ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కొమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శనివారం 16 మార్చి 2024 పేజీలు 8

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి



## అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మార్చి 15:**
వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సంబంధిత శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పౌర సరఫరాల శాఖ, సివిల్ సప్లైస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలను తెలియజేస్తూ, చట్ట పరిధిలో ఎలాంటి సేవలు పొందవచ్చు, వస్తు, సేవలలో మోసాలు ఎదురైనప్పుడు ఎవరికీ ఫిర్యాదు చేయాలి తదితర వివరాలతో వినియోగదారులను చైతన్యపరిచేందుకు వీలుగా ఆర్మూర్ మండల వినియోగదారుల సంఘం ముద్రించిన కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



మిగతా2లో..

## సీనియర్ జర్నలిస్ట్ వెంకట్ ను పరామర్శించిన నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి

ప్రతి జర్నలిస్టు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి...



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 15:**
ఎడ్ల సంజీవ్, టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వెంకట్ రామకోటి అనారోగ్యానికి గురికావడంతో ఒక కాలును తీసివేశారు. విషయం తెలియడంతో టీయుడబ్ల్యుజె - ఐజెయు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎడ్ల సంజీవ్, టి. అరవింద్ బాలాజీలు హైదరాబాద్ లో శుక్రవారం ఆయనను పరామర్శించారు. గత 25 ఏళ్లుగా ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా లో జర్నలిస్టుగా పని చేసిన వెంకట్ రామ్ కోటి ఇటీవల షుగర్ వ్యాధి బారిన పడి ఆసుపత్రిలో చేరారు. అనారోగ్యంతో అపోలో హాస్పిటల్, కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందారు. షుగర్ వ్యాధి పెరగడంతో పాటు కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో మూడు దఫాలుగా పూర్తిగా కుడి కాలు తీసివేశారు. ఇటీవల నెల రోజుల క్రితం ఆసుపత్రిలో వైద్యులు కాలు తీసేశారు. ప్రస్తుతం హైదరాబాదులోని బోరబండ దగ్గర ఉన్న గాయత్రినగర్ లో అద్దె ఇంట్లో ఉంటున్నారు. వెంకట్ ఉపాధి కోసం

మిగతా2లో..

## అక్రమ మొరం తవ్వకాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 15**
టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి 1 జెసిబీ,7 ట్రాక్టర్లను పట్టుకున్నారు.మండలంలోని కొత్తపల్లి గ్రామా బ్రాహ్మణ చెరువులో అక్రమ మొరం తవ్వుతున్నరన్న పక్క సమాచారం మేరకు సిపి కల్మే శ్వర్,టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు.1 జెసిబి,7 ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు.అనంతరం పట్టుకున్న జెసిబి,ట్రాక్టర్లను మాక్లూర్ ఠాణాలో అప్పగించమని తెలిపారు.మాక్లూర్ ఎస్ఐ సుధీర్ రావు కథనం ప్రకారం కొత్తపల్లి గ్రామానికీ చెందిన వేములపల్లి శ్రీకాంత్ జేసిబి,రవి 2 ట్రాక్టర్లు,నరేందర్ 1 ట్రాక్టరు,శ్రీరాం మూర్తి,1 ట్రాక్టర్,రామకృష్ణ 1 ట్రాక్టరు,పిరజి 1 ట్రాక్టరు,కోనేరు వంశీ 1 ట్రాక్టర్,మొత్తం 3 లోడ్ ట్రాక్టర్లు,4 కాలి ట్రాక్టర్లు,1 జేసీబీ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.



## ఇసుక క్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు బోధన్ ఆర్డీవో

**బోధన్ మార్చ్ 15 ( ప్రజా జ్యోతి )**
బోధన్ డివిజన్లో అక్రమ ఇసుక రవాణా కాకుండా పకడ్బంది చర్యలు తీసుకుంటామని బోధన్ ఆర్డీవో అంబుదాస్ రాజేశ్వర్ అన్నారు ఈయన శుక్రవారం సాయంత్రం బోధన్ ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టారు మెదక్ ఆర్డీవో గా పనిచేసి బదిలీపై బోధనకు వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ చేసిన బదిలీల్లో భాగంగా బోధన్ కు వచ్చాను అన్నారు ప్రధానంగా బోధన్ డివిజన్లో అక్రమ ఇసుక నా రవాణా ను అరికట్టేందుకు అందరూ తాసిల్దార్ లో సహకారం తీసుకుని అక్రమ రవాణా అరికడతం అన్నారు బైట్,,అంబుదాస్ రాజేశ్వర్ బోధన్ ఆర్డీవో.



# సీనియర్ జర్నలిస్ట్ వెంకట్ ను పరామర్శించిన నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి

(మొదటిపేజీ తరువాయి..)
వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తూ, మరోవైపు రిపోర్టింగ్ చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ ఆలయ ట్రస్టుకు సంబందించిన గృహంలో అద్దెకు ఉన్నారు. వీధి వంచించి సవత్సరమున్నర క్రితం ఆయన సతీమణి శ్రీదేవి సైతం ఆనారోగ్యంతో అకాల మరణం పొందారు. ఆమె చికిత్స నిమిత్తం ఉన్న ఆస్తులు ఇల్లు, పోలం అమ్ముకొని చికిత్స చేయించిన ఫలితం లేకుండా పోయింది. రెండేళ్ళ కాలంలోనే వెంకట్ సైతం షుగర్ వ్యాధితో ఒక కాలును తీసివేయడం విచారకరం. వెంకట్ కుమారుడు ప్రస్తుతం అన్నితానై తండ్రిని పోషించుకుంటున్నారు. సీనియర్ జర్నలిస్టు అయిన వెంకట రామకోటికి కుడికాలు వైద్యులు తీసేసిన విషయం తెలుసుకున్న టియుడబ్ల్యుజే – ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ లు శుక్రవారం వెంకట్ ను పరామర్శించారు. మంచి నైపుణ్యత గల జర్నలిస్ట్ అయిన వెంకట్ కి కుడికాలు వైద్యులు తొలగించడం, ఇటీవల వెంకట్ భార్య రామకోటి శ్రీదేవి అనారోగ్యంతో అకాల మరణం చెందడం బాధాకరమని, తోటి జర్నలిస్టుకు ఆర్థిక ఇబ్బందులతో పాటు ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం విషాదకరమని అన్నారు. వెంకట్ కి నిజామాబాద్ జిల్లా జర్నలిస్ట్ సంఘం తరఫు నుంచి ఆయనకు కావలసిన మందుల ఖర్చుల గురించి జర్నలిస్టు సంఘం నిధుల నుంచి గాని ఇతరత్రా సహాయం గాని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగావెంకట్ కి ధైర్యాన్ని చెప్పామని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టు ఆరోగ్యం పట్ల, వచ్చిన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. ఉద్యోగ నిర్వహణతో పాటు సమాజం పట్ల ఎంత బాధ్యతగా ఉన్న అంతకు మించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి పని చేయాలని జర్నలిస్టులను కోరారు. త్వరలో జర్నలిస్టుల సంక్షేమం, అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునేందుకు యూనియన్ తరుపున ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తామని, అందుకు జిల్లాలోని ప్రతి జర్నలిస్టు సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంజీవయ్య, అరవింద్ బాలాజీ లు కోరారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

(మొదటిపేజీ తరువాయి..)
ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ప్రతినిధులను సైతం రప్పించి వివిధ రకాల వస్తువుల నాణ్యత, వాటి ప్రమాణాల గుర్తింపు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. వినియోగదారుడు తన హక్కులు, బాధ్యతలను తెలుసుకున్నప్పుడే నాణ్యమైన వస్తువులు, సంతృప్తికర సేవలు పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఒకవేళ ఏదైనా సందర్భంలో మోసాలకు గురైతే న్యాయం పొందేందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు దోహదపడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వినియోగదారులకు వారి హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. నేటి రోజుల్లో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నాణ్యమైన వస్తువులు, సేవలను గుర్తించేందుకు గల అవకాశాలను తెలియజేయాలన్నారు. కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా వినియోగించుకుంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని, అదే సమయంలో కృత్రిమ మేధ దుర్వినియోగమైతే దుష్పరిణామాలు కూడా తీవ్రస్థాయిలోనే ఉంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు తమ హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు సహకారం పొందేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎస్.ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, డీ.ఈ.ఓ దుర్గాప్రసాద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, తూనికలు–కొలతల శాఖ అధికారి నిర్మల్ కుమార్, ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు ఎం.రాజేశ్వర్, గుజ్జ రాజేశ్వరి, రేషన్ డీలర్లు, వినోయోగదారుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ స్వామి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గౌ.శ్రీ గణేష్ బిగాల

**- స్వామి కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్గ్రేషియా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలి**

**- ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.10 నుంచి 15000 నగదు అందించాలి**



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 15:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా కెనాల్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ స్వామి, భార్య దేవా లక్ష్మి గురువారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

–తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. దానికి మేము వ్యతిరేకం కాదు



–మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించే ముందు ఎవరికి నష్టం జరుగుతుంది అనే ఆలోచన చెయ్యాలి

–ఆలోచన చేయకపోవడం వల్లే ఈరోజు ఆటో డ్రైవర్ దంపతులు పోషణ భారమై ఆత్మహత్య చేసుకున్నారు.

–ఆటో డ్రైవర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం వల్ల వారి కుమారుడు అనాధగా మిగిలాడు

–రాష్ట్రంలో రోజుకు ఒకచోట ఆటోడ్రైవర్ ఆత్మహత్యలు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

–ఆటో డ్రైవర్ స్వామి కుటుంబానికి రూ. 15 లక్షలు ఎక్స్గ్రేషియా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలి

–రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లకు రూ.10 నుంచి 15 వేల నగదు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి

–ఉచిత బస్ స్కీం తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదు.

–ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేయాలి.

–స్వామి, భార్య దేవా లక్ష్మి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో BRS నగర అధ్యక్షులు సిర్పరాజు కార్యదర్శి ఎనగందుల మురళి,సుదాం రవిచందర్, సుజిత్ సింగ్ ,సత్యప్రకాశ్,దారం సాయిల,నవీన్,విక్రమ్ గౌడ్,సాయి, రామడుగు బాలకిషన్,రంగు సీతారాం,సదానంద్, నాయకులు రవి చందర్. రంగు సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆకులు లలిత

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 15:** హైదరాబాద్ లోని వాసవి కన్యక పరమేశ్వరి గుడి హాల్ లో హెచ్ హెచ్ స్పోర్ట్స్ , సేవ సంస్థ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ శ్రీమతి,శ్రీ ఆకుల లలిత–రాఘవేందర్ మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఇంకా మెరుగైన విజయాలు సాధించాలని నాకు అవకాశం ఇచ్చినటువంటి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.



# ఇరానీ కేఫ్ ను ప్రారంభించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్‌లి..

**నిజామాబాద్, మార్చి 15( ప్రజాజ్యోతి )** నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో ఇరానీ కేఫ్ ను శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రగతి నగర్ ప్రాంతంలో టీ టిఫిన్ కోసం విశాలమైన ప్రదేశంలో ఇరానీకేఫ్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఇది నగర ప్రజలకు అందుబాటులో ఉండడం సంతోషకరమన్నారు. ఈ కేఫ్ ను ప్రారంభించిన సరుగు సన్నీ, యెండల సతీష్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుల హేమలత శ్రీనివాస్, కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, భార్గవ్, నిఖిల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ సంఘం ఏర్పాటు పై సంబరాలు



**బోధన్ మార్చ్ 15( ప్రజా జ్యోతి )**
ప్రభుత్వం కమ్మ కుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో కమ్మ సంఘం నాయకులు బోధన్ లో సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బోధన్ డివిజన్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలుపుతూ బాణా సాంచా కాల్చి, స్వీట్స్ పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం ప్రతినిధులు మాట్లాడారు. కమ్మ సామాజిక వర్గానికి ఆర్థికంగా తోడ్పాటును అందించేందుకు కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి వర్గ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శివన్నారాయణ, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి ప్రతినిదులు, యార్లగడ్డశ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బాలగంగాధర్, హరిబాబు, భాస్కర్, హనుమంతరావు, శ్రీనివాస్, గాంధీ మేదరమెట్లరమేష్, రామాంజనేయ చౌదరి, సురేష్, తో పాటు, సభ్యులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 15 :**
మూగజీవాలకు ముందస్తుగా గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించారని పశువైద్యాధికారి విట్టల్ సూచించారు. రెంజల్ మండలంలోని దుప్పల్లి గ్రామంలో గల గేదెలకు శుక్రవారం గాలికుంటు టీకాలను వేశారు. వాతావరణం లో మార్పులో భా గంగా మూగజీవాలకు ముందస్తుగా గాలికుంటు టీకాలను వేయిస్తే వాటి యొక్క సంరక్షణకు దోహద పడతాయన్నారు. గ్రామంలో సుమారు 522 కు పైగా గేదెలకు టీకాలను వేసినట్లు ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు శశిరేఖ, రమేష్, వైద్య సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# నూతన గ్రామ కమిటీ ఎన్నిక...

**రుద్రూర్, మార్చ్ 15 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా మండల ఇంచార్జ్ మేక వీర్రాజు సమక్షంలో వర్ని మండల ఎంపీపీ, రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన గ్రామ కమిటీ, సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బొప్పాపూర్ గ్రామ అధ్యక్షులుగా తెలగాడం దత్తాత్రి , ప్రధాన కార్యదర్శిగా పొట్ల సోమేష్ కుమార్ లను , ఏకగ్రీవంగా ఎన్నుకోవడం



జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల యూత్ అధ్యక్షులు ఇందూర్ కార్తీక్ , ఎంపీటీసీ గౌస్, సీనియర్ నాయకులు గోపాల్ రావు,నితిన్, గ్రామ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

### - జిల్లా పంచాయతీ అధికారి





**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 15 :**
వేసవికాలంలో గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలను చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ అన్నారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు పైప్ లైన్ ద్వారా, వాటర్ ట్యాంకుల ద్వారా కుళాయిలకు ఉదయం సాయంత్రం వేళలా నీటిని సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి కొరకు ప్రత్యేకమైన నిధులను కేటాయించి, బోరు మోటార్లను రిపేరు చేయించి సిద్ధంగా ఉంచాలన్నారు. ఇంటి పన్నులను వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి, మరమ్మత్తులకు ఇతర సదుపాయాలకు వినియోగించాలన్నారు. నీలా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ కేంద్రాలను డిపిఓ పరిశీలించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ కేంద్రాలలో ఎలక్ట్రిసిటీ, సామాగ్రి అవసరమయ్యే వాటిపై అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ సిబ్బందితో మాట్లాడి వేసవిని దృష్టిలో పెట్టుకుని ఉదయం- సాయంత్రం వేళలో విధులు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి, డిఈ ముని నాయక్, ఎంపీడీవో శంకర్, సూపరిడెంట్ శ్రీనివాస్, ఏఈ గబ్బర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి రాణి, ప్రధానోపాధ్యాయులు శంకర్, కారోబార్ రమేష్, పోలింగ్ బూత్ కార్యకర్త, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 15:
ఇజ్రాయెల్లో నిర్మాణ కార్మికులు షట్టరింగ్ కార్పెంటర్‌లు, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్ మరియు ఐరన్ బెండింగ్‌గా పనిచేయడానికి పెద్ద డిమాండ్ ఉంది ఈ ఉద్యోగాలకు నెలకు INR1,20,000-INR 1,38,000 ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయి. పైన పేర్కొన్న ఉద్యోగ పాత్రల కోసం దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు తప్పనిసరిగా కనీసం SSC ఉత్తీర్ణత మరియు కనీసం 3 సంవత్సరాల అనుభవం మరియు వయస్సు 21-45 సంవత్సరాల మధ్య ఉండాలి.ఈ నేపథ్యంలో, పైన పేర్కొన్న ఉద్యోగాల కోసం అభ్యర్థులు వారి యొక్క వివరాలనుజిల్లా ఉపాధి కార్యాలయము, మార్చి 16, 2024 వరకు నమోదు చేసుకోగలరు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 31 నుండి ఏప్రిల్ 3 వ తేది వరకు హైదరాబాద్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆద్వర్యములో స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే నమోదు చేసుకున్నవారు మళ్లి నమోదు చేసుకోనవసరము లేదు.జిల్లా ఉపాధి అధికారి శ్రీ సిరిమల శ్రీనివాస్ తేలిపారు.

## కమ్యూనిటీ ఇంకుడు గుంత ఏర్పాటు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 15 :**
మురికి నీరు రోడ్డుపై ప్రవహించి దుర్గంధం వాసన రాకుండా ఉండేందుకై ముందస్తుగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి మహబూబ్ అలీ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటపూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిసర ప్రాంతంలో మురికి నీరు దుర్గంధంతో ప్రవహించడంతో దాన్ని అరికట్టేందుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులైనటువంటి 12000 రూపాయలతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ నిర్మూలన చేపట్టిందుకై ప్రత్యేకంగా కూలీల చేత మురికి కాలువలోని చెత్తను తీపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ మంగు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి

**సిరికొండ, మార్చ్ 15 (ప్రజా జ్యోతి) శ్రీనివాస**
పశువులలో వ్యాపించే గాలుకుంటి వ్యాధి ఒక అంటువ్యాధిని ఇట్టి వ్యాధి గాలిలో సూక్ష్మజీవుల ద్వారా ఒక పశువు నుండి ఇంకో పశువుకి అంటుకొని ఈ వ్యాధి ప్రబలుతుందని దీనివలన మొదట పశువు యొక్క కాళ్ళకి పుల్లు ఏర్పడి పురుగులు పడతాయని ఇట్టి వ్యాధికి సరైన సమయంలో వైద్యం అందించడం వలన వ్యాధిని అరికట్టవచ్చని మండల పశు వైద్య అధికారి బాబురావు కాందారే తెలిపారు శుక్రవారం రోజున మండలంలోని రావుట్ల గ్రామం లో ఆవులకు,గేదెలకు మరియు దూడలకు గాలికుంటు నివారణకు టీకాలు వేయడం జరిగినదని తెలిపారు. ముందుగా ఆయన మాట్లాడుతూ పశువులు ఒకే ప్రదేశంలో ఉంటూ ఒకే దగ్గర నీళ్లు మేత మేడం తో ఒక పశువు నుండి ఇంకో పశువుకి ఈ వ్యాధి సోకుతుందని ఇట్టి వ్యాధి సోకినప్పుడు వెంటనే వైద్యం చేయించాలని తెలిపారు. కార్యక్రమం లో 185 గేదెలకు,67 ఆవులకు, 24 దూడలకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ తోట రాజన్న, వీడీసీ చైర్మన్ రమేష్ గౌడ్, వీడీసీ సభ్యులు మరియు వెటర్నరీ అసిస్టెంట్ లు శ్రీనివాస్,చంద్రశేఖర్,సిబ్బంది సతీష్, గోపాల మిత్ర రంజిత్ మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



## దుబ్బ మురుగు నీరు శుద్ధి కేంద్రం (ఎస్టీపీ 1) సందర్శించిన - అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 15:
ఖానాపూర్ రోడ్ లో ఉన్న భూగర్భ మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు,యంత్రాల పరిశీలన, మురుగు నీటి శుద్ధికారణ పరిశీలించిన ధన్ పాల్ గారు మాట్లాడుతు దుబ్బ ఎస్టీపీ-1 31.5 MLD సామర్థ్యం గల ప్రాజెక్టు కు అమృత్ పథకం -1 ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ 30 కోట్లు, వాటర్ సప్లై 98 కోట్లు ఖర్చుతో 2017 లో ప్రారంభం అయ్యి,2020 పూర్తి చేయడం జరిగిందని, అయినప్పటికీ గత ప్రభుత్వం, ఎమ్మెల్యే నిర్లక్ష్యం,కారణంగా ప్రజలకు పూర్తిస్తాయిలో అందుబాటులోకి రాలేదు అని, నగరంలో వర్షాకాలం వస్తే ప్రజలు డ్రైనేజీతో నానా ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృత్ 2.O ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కు 162.81కోట్లు, వాటర్ సప్లై కు 217 కోట్లు విడుదల చేసారని అన్నారు



అవి టెండర్ స్థాయిలో ఉన్నాయి అని, ప్రభుత్వంతో మాట్లాడి త్వరత గతిన పనులు పూర్తి చేసి సంవత్సరం కాలంలో ప్రజలకు అందుబాటులోకి తెస్తానని హామీయిచ్చారు, అదునాతన ఈ యంత్రాల ద్వారా మురుగు నీటి శుద్ధి చేసి ఆ నీరును వ్యవసాయానికి కూడా వియోగించవచ్చని తెలియజేసారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి,డీప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నగేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ యోగేష్, మరియు కార్పొరేటర్స్ పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, ఎర్రం సుదీర్,ఇల్లేందుల మమతా ప్రభాకర్, సావిత రాజు, బీజేపీ నాయకులు, భాస్కర్ శివునిరి, మఠం పవన్, అంతి రెడ్డి హరీష్ రెడ్డి, బట్టి కిరి ఆనంద్, కృష్ణ మారవర్, సాయిరామ్, రంజిత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.